## 17న నటీనటులకు ఆత్మీయ పురస్కారాలు

తెలుగు యూనివర్సిటీ, అక్టోబర్ 14 : రసరంజని, దుగ్గిరాల ఫ్యామిలీ ఆధ్వర్యంలో ప్రముఖ నటులు, దర్శకులు దుగ్గిరాల సోమేశ్వరరావు 92వ జయంతి వేడుకలు నాంపల్లిలోని పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ ఆడిటోరియంలో అక్టోబర్ 17న సాయంత్రం నిర్వహించనున్నట్లు రసరంజని కార్యదర్శి కామేశ్వరరావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. దుగ్గిరాల సోమేశ్వరరావు పేరిట నెలకొల్పిన ఆత్మీ య పురస్కారాలను సీనియర్ నటులు సి.హెచ్. నారాయణ స్వామి, సుసర్ల కామేశ్వరశర్మ, నటులు, దర్శకులు కేతినీడి నటరాజ్, సత్కళాభారతి సత్యనారాయణ, దర్శకురాలు డాక్టర్ బి. హెచ్. పద్మప్రియలకు ప్రదానం చేసి సత్కరించనున్నట్లు తెలిపారు. అనంతరం మిత్ర క్రియేషన్స్ నిర్వహణలో 'ఇది రాహదారి కాదు ' నాటిక ప్రదర్శన ఉంటుందని అన్నారు.

## నేటి నుంచి 17 వరకు గరికపాటి ప్రవచనాలు

అంబర్‌పేట, అక్టోబర్ 14 : బాగ్అంబర్‌పేట, శివంరోడ్డులోని షిర్డీ సాయి బాబా సంస్థాన్‌లో ఈ నెల 15 నుంచి 17వ తేదీ వరకు యోగా వాసిష్టం(గురు తత్వం)పై పద్మశ్రీ మహా సహస్రావధాని డా. గరికపాటి నరసింహారావు ప్రవచనాలు ఉంటాయని సంస్థాన్ ప్రతినిధులు తెలిపారు. ప్రతిరోజూ సాయంత్రం 6:30 నుంచి 8:30 గంటల వరకు సంస్థాన్ మొదటి అంతస్తులోని ఆడిటోరియంలో కార్యక్రమం ఉంటుందని పేర్కొన్నారు.

## ప్రజలకు అభివృద్ధి ఫలాలు అందించాలి



ప్రజలకు అభివృద్ధి ఫలాలు అందించడానికి అధికారులు కృషి చేయాలని కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్‌మొహినుద్దీన్ అన్నారు. సోమవారం టోలిచౌకిలో ఆయన పర్యటించి ప్రజలతో పలు సమస్యలపై మాట్లాడారు.

- మెహిదీపట్నం

# నేడే శ్రీమహాశక్తి దుర్గామాత విగ్రహ నిమజ్జనం

### శోభాయాత్ర అనంతరం విక్టరీ ప్లే గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన నీటి పైపులతో..


సుల్తాన్‌బజార్, అక్టోబర్ 14 : చాదర్‌ఘాట్ విక్టోరియా ప్లే గ్రౌండ్‌లో 12 రోజుల పాటు భక్తుల నీరాజనాలను అందుకున్న 65 అడుగుల ఎకో ఫ్రెండ్లీ అతిపెద్ద అమ్మవారి విగ్రహం మంగళవారం జరుగనున్న నిమజ్జనానికి సిద్ధమైంది. విక్టోరియా ప్లే గ్రౌండ్‌లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన స్థలంలో నీటి పైపులతో అమ్మవారిని నిమజ్జనం చేస్తారు. శ్రీ నవదుర్గా నవరాత్రి ఉత్సవ సమితి ఆధ్వర్యంలో అమ్మవారి విగ్రహాన్ని కలకత్తా కళాకారులు అహో రాత్రులు శ్రమించి మహాశక్తి దుర్గామాత విగ్రహాన్ని రూపొందించారు. సోమవారం అమ్మవారికి ప్రత్యేక పూజలు, చండీహోమం ఘనంగా నిర్వహించారు. భక్తులకు ఇబ్బందులు కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు సమితి చైర్మన్ గులాబ్ శ్రీనివాస్ తెలిపారు.

### కన్నుల పండువగా శోభాయాత్ర..

అమ్మవారి విగ్రహాన్ని నిమజ్జనానికి తరలించే ముందు కన్నుల పండువగా శోభాయాత్ర నిర్వహిస్తున్నట్లు ఉత్సవ సమితి చైర్మన్ గులాబ్ శ్రీనివాస్ తెలిపారు. ఈ శోభాయాత్ర ఇసామియా బజార్‌లోని టెలివిజన్ గల్లీ నుంచి కమ్యూనిటీహాల్, మోతీ మార్కెట్, కోఠి ప్రధాన రహదారి శివనాథ్ మిఠాయి భండార్, విద్యుత్ కార్యాలయం మీదుగా మళ్లీ చాదర్‌ఘాట్‌లోని విక్టోరియా ప్లే గ్రౌండ్‌కు చేరుకొని ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన స్థలంలో నీటి పైపులతో అమ్మవారిని నిమజ్జనం చేస్తారు. ఈ శోభాయాత్రలో తెలంగాణకు చెందిన 150 మంది కళాకారులు తమ నృత్యాలతో ఆకట్టుకోనున్నారు.



65 అడుగుల భారీ ఎకో ఫ్రెండ్లీ విగ్రహానికి పూజలు చేసిన సమితి చైర్మన్ గులాబ్ శ్రీనివాస్



## మధుసూదనాచారికి శుభాకాంక్షలు

ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి జన హృదయనేత అని తెలంగాణ విశ్వకర్మ ఆత్మగౌరవ్ భవన్ ట్రస్టీ వి.దానకర్ణాచారి అన్నారు. ఎమ్మెల్సీ మధుసూదనాచారి శాసనమండలిలో ప్రతిపక్ష నేతగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా సోమవారం ఆయన మధుసూదనాచారిని కలిసి బొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

- కాచిగూడ

# ఎంఎన్‌జే క్యాన్సర్ దవాఖానలో అన్నదానం



ఎంఎన్‌జే క్యాన్సర్ దవాఖానలో రోగి సహాయకులకు అన్నదానం చేస్తున్న టీఎన్జీవో కేంద్ర సంఘం ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్ఎం ముజీబ్ హుస్సేనీ

సుల్తాన్‌బజార్, సెప్టెంబర్ 14 : అన్ని దానాల్లో అన్నదానం విలువైనదని టీఎన్జీవో కేంద్ర సంఘం ప్రధాన కార్యదర్శి, అసద్ అన్వర్ మెమోరియల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు డాక్టర్ ఎస్ఎం ముజీబ్‌హుస్సేనీ అన్నారు. సోమవారం ఎంఎన్‌జే క్యాన్సర్ దవాఖానలో 500 మంది రో గి సహాయకులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నెలలో నాలుగు సార్లు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం దేవుడు తనకు ఇచ్చిన వరమని,తాను బ్రతికినంత కాలం ఈ అన్నదాన కార్యక్రమాన్ని ముందుకు సాగిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో హైదరాబాద్ జిల్లా శాఖ అసోసియేట్ అధ్య క్షుడు కేఆర్ రాజ్‌కుమార్, కేంద్ర సంఘం క్రీడా కార్యదర్శి బొలిగిద్ద శంకర్, జిల్లా శాఖ ఉపాధ్యక్షులు కురా డి శ్రీనివాస్, సభ్యులు వైదిక్ శస్త్ర, ఈఎన్‌టీ యూనిట్ అధ్యక్షుడు తూముకుంట రాజు, నాల్గవ తరగతి కేం ద్ర సంఘం సభ్యులు ఖాదర్ బిన్ హసన్, మహ్మద్ అతీక్, మిత్రులు జమాల్, ఉస్మాన్ అలీ ఉస్మానీ, రామ క్రిష్ణారెడ్డి, ఏపీఆర్‌వో మహ్మద్ వహీద్, క్యాన్సర్ దవాఖాన సిబ్బంది శివకుమార్, చంద్ర శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



## శుభాకాంక్షలు

టీఎన్జీవో స్కూల్ ఎడ్యుకేషన్ యూనిట్ అధ్యక్షుడు కేఆర్ రాజ్‌కుమార్, కార్యదర్శి ఎం. భాస్కర్ ఆధ్వర్యంలో సోమవారం నాంపల్లి టీఎన్జీవో భవన్‌లో టీఎన్జీవో కేంద్ర సంఘం అధ్యక్షుడు మారం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్ఎం ముజీబ్ హుస్సేనీలను సన్మానించి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో టీఎన్జీవో రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్, కార్యదర్శి బుచ్చిరెడ్డి, టీఎన్జీవో హైదరాబాద్ జిల్లా కార్యదర్శి ఎస్ విక్రమ్ కుమార్, ఉపాధ్యక్షుడు ఒమర్‌ఖాన్, కురాడి శ్రీనివాస్, ప్రచార కార్యదర్శి వైదిక్ శస్త్ర, సభ్యులు ముఖీం ఖురేషి, నాల్గవ తరగతి కేంద్ర సంఘం సభ్యులు ఖాదర్‌బిన్‌హసన్, టీఎన్జీవో స్కూల్ ఎడ్యుకేషన్ యూనిట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఫెరోజ్ అహ్మద్ పాల్గొన్నారు.

- సుల్తాన్‌బజార్

## గో మాతను జాతీయప్రాణిగా ప్రకటించాలి



సుల్తాన్ బజార్, అక్టోబర్ 14 : గోమాతను జాతీయప్రాణిగా ప్రకటించాలంటూ తెలంగాణ లవ్‌ఫర్ కౌ ఫౌండేషన్ చైర్మన్ జస్మత్ పటేల్, ట్రస్టీ రిథేశ్ జాగిర్దార్ కేంద్రాన్ని డిమాండ్ చేశారు. గోవును జాతీయ ప్రాణిగా ప్రకటించాలనే డిమాండ్‌తోనే గో ప్రతిష్ఠ, గో ధ్వజ స్థాపన భారతయాత్రలో భాగంగా నిర్వహిస్తున్న వారికి సోమవారం స్వాగతం పలికారు. గో మాతను జాతీయ ప్రాణిగా ప్రకటించడంతో గో వధను అరికట్టేందుకు అవకాశం ఉంటుందన్నారు. కార్యక్రమంలో అఖిల భారత హిందూ మహాసభ జాతీయ కార్యదర్శి స్వామి కమలేశ్ మహా రాజ్, పంచాయతి అఖాడ బడా ఉదాసిన్ మహంత్ యోగి ప్రశాంత్ దాస్‌జీ గో మాతకు ప్రత్యేక పూజలను నిర్వహించారు.

## హిందూ దేవాలయాల ధ్వంసం వెనుక..
# దాగి ఉన్న కుట్రను వెలికితీయాలి

సుల్తాన్‌బజార్, అక్టోబర్ 14 : హైదరాబాద్ నగరంలో హిందూ దేవాలయాల ధ్వంసం వెనుక భారీ కుట్ర దాగి ఉందని విశ్వ హిందూ పరిషత్ అధికార ప్రతినిధి పగుడాకుల బాలస్వామి సోమవారం ఓ ప్రకటనలో అనుమానం వ్యక్తం చేశారు. గత కొద్ది రోజులుగా నగరంలోని హిందూ దేవాలయాలను కొందరు దుండగులు ధ్వంసం చేస్తున్నారని మండి పడ్డారు. మత సామరస్యాన్ని దెబ్బ తీయడానికే ఇటువంటి కుట్రలు పన్ను తున్నారని ఆయన ఆరోపించారు. సంతోష్ నగర్‌లోని రక్షాపురంలోని అమ్మవారి దేవాలయాన్ని ఇద్దరు ఇతర మతస్థులు అకారణంగా ధ్వంసం చేశారని అన్నారు. కాగా ఈ విషయంలో పోలీసులు ఆ దుండగులకు మతి స్థిమితం లేదని కేసును నిర్వీర్యం చేయడం పలు అనుమానాలకు తావిస్తుందని అన్నారు. నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో దుర్గామాత విగ్రహం ధ్వంసం చేస్తే మతి స్థిమితం లేని వ్యక్తిని చూపిస్తున్నారని, ఇందుకు సంబంధించిన సీసీపుటేజీని బహిర్గతం చేసి పోలీసులు తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. పోలీసులు చర్యలు తీసుకోక పోవడంతోనే సికింద్రాబాద్‌లో మరోఘటన చోటుచేసుకున్నదని ఆయన ఆరోపించారు. సికింద్రాబాద్ కుమ్మరిగూడలోని ముత్యాలమ్మ ఆలయంలో అమ్మవారి విగ్రహాన్ని ధ్వంసం చేయడం చూస్తే నగరంలో పెద్ద కుట్ర దాగి ఉందని, వెంటనే నిఘా సంస్థలు ఆ కుట్ర వెనుక ఏ శక్తి దాగి ఉన్నదో వెంటనే గుర్తించాలని ఆయన డిమాండ్ చేశారు.

## ఆలయాల భద్రతకు చర్యలు చేపట్టాలి

### కార్వాన్ ఎమ్మెల్యే మహ్మద్ కౌసర్ మొహినుద్దీన్



మెహిదీపట్నం, అక్టోబర్ 14: ఆలయాల, మసీదుల భద్రతకు ప్రభుత్వం తగిన చర్యలు చేపట్టాలని కార్వాన్ నియోజకవర్గం ఎమ్మెల్యే మహ్మద్ కౌసర్‌మొహినుద్దీన్ కోరారు. సోమవారం తెల్లవారుజామున మోండా మార్కెట్‌లో ముత్యాలమ్మ అమ్మవారి ఆలయంలో విగ్రహాల ధ్వంసం ఘటనను ఎంఐఎం పార్టీ తరపున కార్వాన్ ఎమ్మెల్యే మహ్మద్ కౌసర్‌మొహినుద్దీన్ తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు ఓ వీడియో ద్వారా పత్రికా ప్రకటన చేశారు. దేవాలయాల , మసీదుల వద్ద భద్రతను పెంచాలని ప్రభుత్వాన్ని, పోలీస్ ఉన్నతాధికారులను ఆయన కోరుతున్నారు. అదే విధంగా ముత్యాలమ్మ ఆలయ ఘటనకు బాధ్యులైన వారిని కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు.

## రక్తదానంతో ప్రాణాలు నిలబెట్టవచ్చు



రక్తదానంతో ప్రాణాలను కాపాడవచ్చని నాంపల్లి ఎమ్మెల్యే మాజీద్ హుస్సేన్ అన్నారు. ఆదివారం ఎంఐఎం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో పాల్గొన్న యువకులకు ఆయన సోమవారం మెహిదీపట్నంలో ప్రశంసాపత్రాలను అందజేశారు.

- మెహిదీపట్నం

## విజయవంతం చేయడం అభినందనీయం





కార్వాన్ నియోజకవర్గం గోల్కొండ కోటలో దసరా ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించడం అభినందనీయమని గోల్కొండ ఇన్‌స్పెక్టర్ పి.సైదులు అన్నారు. హిందూ సేవా సమాజ్ చైర్మన్ రాజు వస్తాద్, ప్రధాన కార్యదర్శి శోభాపాండేల చొరవ, కృషిని ఆయన ప్రశంసించారు.

- మెహిదీపట్నం

## విధిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి



వాహనదారులకు అవగాహన కల్పిస్తున్న ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్

కాచిగూడ, అక్టోబర్ 14: వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను పాటించి క్షేమంగా ఇంటికి చేరుకోవాలని కాచిగూడ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ ఎ.శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు. కాచిగూడలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించి, హెల్మెట్ వాడకం, డ్రైవింగ్ లైసెన్స్, త్రిబుల్ రైడింగ్‌పై అవగాహన కల్పించారు. ఇన్‌స్పెక్టర్ మాట్లాడుతూ.. రోడ్లపై వాహనాలు నడిపే యువత ఓవర్ స్పీడ్, ఓవర్‌టేక్, రాంగ్ రూట్‌లో వెళ్లడం ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేసే వారు రోడ్డు ప్రమాదాలకు గురవుతున్నారని అన్నారు. వాహనదారులు కుటుంబ సభ్యులను దృష్టిలో పెట్టుకొని వాహనాలను నడపాలని విజ్ఞప్తి చేశారు.

## వ్యక్తి అదృశ్యం



కాచిగూడ, అక్టోబర్ 14: ఇంట్లోంచి వెళ్లిన వ్యక్తి అదృశ్యమయ్యాడు. కాచిగూడ అడ్మిన్ ఎస్సై డి.సుభాష్ వివరాల ప్రకారం.. చెప్పల్‌బజార్‌కు చెందిన పెంటయ్య కుమారుడు ఓంప్రకాశ్ 11న ఉదయం ఇంట్లోంచి వెళ్లి తిరిగి రాకపోవడంతో భార్య వనజ సోమవారం కాచిగూడ పీఎస్‌లో ఫిర్యాదు చేసింది. ఇంట్లోంచి ఓంప్రకాశ్ వెళ్లే సమయంలో పసుపు చొక్కా, కాకి రంగు ప్యాంట్ ధరించి, ఎత్తు 5.4 ఉన్నట్లు తెలిపారు. భార్య ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు అడ్మిన్ ఎస్సై తెలిపారు.

### సంపర్క్‌క్రాంతి రైల్లో దొంగతనం

సంపర్క్‌క్రాంతి రైల్లో ప్రయాణికురాలి నగదు, ఫోన్‌ను గుర్తుతెలియని వ్యక్తులు దొంగిలించారు. కాచిగూడ రైల్వే ఇన్‌స్పెక్టర్ ఎల్లప్ప తెలిపిన వివరాల ప్రకారం.. బర్కత్‌పురకు చెందిన విశ్వనాథ్ భార్య హేమలత ఏపీ సంపర్క్‌క్రాంతి రైల్లో కాచిగూడకు వస్తుండగా సిర్పూర్ కాగజ్‌గర్ సమీపంలో బ్యాగులోని రూ.5 వేలు, ఫోన్ దొంగిలించుకొని పారిపోయారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని, తదుపరి విచారణ నిమిత్తం మంచిర్యాల రైల్వే పోలీస్‌స్టేషన్‌కు బదిలీ చేసినట్లు రైల్వే సీఐ తెలిపారు.

## దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం



సికింద్రాబాద్, అక్టోబర్ 14: సికింద్రాబాద్ కుమ్మరిగూడ ముత్యాలమ్మ ఆలయంపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని సీతాఫల్‌మండి కార్పొరేటర్ హేమ అన్నారు. విషయం తెలుసుకున్న కార్పొరేటర్ సంఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని ఆమె డిమాండ్ చేశారు. దేవతా విగ్రహాలను ధ్వంసం చేయడం సమాజానికి మంచిది కాదని ఆమె పేర్కొన్నారు. మత విద్వేషాలు రెచ్చగొట్టే వారిని ఉపేక్షించకూడదని ప్రభుత్వాన్ని కోరారు. ఇలాంటి ఘటనలు భక్తుల మనోభావాలు దెబ్బతీయడమే అవుతుందని అన్నారు.

## డిగ్రీ కళాశాలల బంద్‌పై ప్రభుత్వం జోక్యం చేసుకోవాలి





పీడీఎస్‌యూ సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర అధ్యక్షుడు మధు

అంబర్‌పేట, అక్టోబర్ 14 : తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఓయూ, కేయూ యూనివర్సిటీల పరిధిలో ఉన్న డిగ్రీ కళాశాలల యాజమాన్యాలు నిరవధికంగా కళాశాలల బంద్‌కు పిలుపునిచ్చాయని, ఈ బంద్‌పై ప్రభుత్వం జోక్యం చేసుకోవాలని పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బోనగిరి మధు, పొడపంగి నాగరాజు అన్నారు. పీడీఎస్‌యూ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సమావేశం విద్యానగర్‌లోని సీపీ భవన్‌లో మధు అధ్యక్షతన సోమవారం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బంద్‌తో మధ్యతరగతి విద్యార్థుల చదువు ఆగమయ్యే పరిస్థితి నెలకొందని అన్నారు. ఒకపక్క డిగ్రీ సెమిస్టర్ ఎగ్జామ్ ఫీజులు కట్టి ఎగ్జామ్స్‌కు విద్యార్థులు ప్రిపేర్ అవుతున్న వేళ డిగ్రీ కళాశాలలు బంద్ చేయడం దారుణమని అన్నారు. తక్షణమే తెలంగాణ ప్రభుత్వం డిగ్రీ కళాశాలల యాజమాన్యాలతో చర్చలు జరపాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో విద్యార్థుల పక్షాన రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా భారీ ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు మంద నవీన్, సహాయ కార్యదర్శులు గుర్రం అజయ్, నరసింహారెడ్డి, కోశాధికారి మామిడాల మహేశ్, కార్యవర్గ సభ్యులు తీగల శ్యామ్, మాదారపు నాగరాజు, మామిడాల ప్రవీణ్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# 'ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దేది ఉపాధ్యాయులే'



జ్యోతి ప్రజ్వలనం చేస్తున్న చిలుకూరు బాలాజీ దేవాలయ ప్రధాన అర్చకులు సీఎస్ రంగరాజన్ తదితరులు

రవీంద్రభారతి, అక్టోబర్ 14 : విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దేది ఉపాధ్యాయులేనని చిలుకూరు బాలాజీ దేవాలయ ప్రధాన అర్చకులు సీఎస్ రంగరాజన్ అన్నారు. ఈట్రాట్ సంస్థ 29వ వార్షికోత్సవం సందర్భంగా లీడ్ ఇండియా ఎక్సలెన్సీ అవార్డ్స్ ప్రదానోత్సవ కార్యక్రమం సోమవారం రవీంద్రభారతిలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా సీఎస్ రంగరాజన్, బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బంగారు శృతి, ఎమ్మెల్సీ తీన్‌మార్ మల్లన్న విచ్చేసి జ్యోతి ప్రజ్వలనం చేసి వివిధ సంస్థలకు చెందిన విద్యావేత్తలు, ఉపాధ్యాయులకు లీడ్ ఇండియా ఎక్సలెన్సీ అవార్డులను బహూకరించారు. రంగరాజన్ మాట్లాడుతూ.. ప్రతి మనిషి భక్తితో పాటు సామాజిక సేవను అలవర్చుకోవాలని అన్నారు. అవార్డు గ్రహీతలు మరింత ఉత్సాహంతో విద్యార్థులను భావిభారత పౌరులుగా తీర్చిదిద్దాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇట్రాట్ సంస్థ వ్యవస్థాపకుడు మధుకర్‌రెడ్డి, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు. సభకు ముందు పలువురు అంధవిద్యార్థులు ఆలపించిన పాటలు, దేశభక్తిగీతాలు వీక్షకులను అలరించారు.

# వైభవంగా శివపార్వతుల కల్యాణం



రవీంద్రభారతి, అక్టోబర్ 14 : ఎస్ఆర్ నగర్ రెసిడెంట్స్ అసోసియేషన్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం శివపార్వతుల కల్యాణం ఎంతో వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు కల్వాల అశ్విన్, కోటేశ్వర రావు దంపతులతో పాటు కమిటీ సభ్యులు వి.రామకృష్ణ, రాజిరెడ్డి, గుంపుల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తలే బీఆర్ఎస్ బలం



బీఆర్ఎస్ పార్టీకి కార్యకర్తలే బలమని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పట్లోళ్ల సబితారెడ్డి అన్నారు. బీఆర్ఎస్ మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ యువజన అధ్యక్షుడు రఘుయాదవ్ ఆధ్వర్యంలో సోమవారం ఎమ్మెల్యే సబితారెడ్డి, పార్టీ రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇన్‌చార్జి పట్లోళ్ల కార్తిక్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి దసరా శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో రాముయాదవ్, అరుణ్, రాజేశ్‌యాదవ్, సాయిరెడ్డి, సురేశ్‌ముదిరాజ్, శ్రీనాథ్‌యాదవ్, శ్రీకాంత్, భాస్కర్, ప్రవీణ్.

- మైలార్‌దేవ్‌పల్లి

## తాగునీటి కోసం పోరుకు సిద్ధంకావాలి

కంటోన్మెంట్/మారేడ్‌పల్లి: కంటోన్మెంట్‌లో తాగునీటి కోసం రాష్ట్ర ప్రభుత్వంపై సమరం తప్పదని కంటోన్మెంట్ బోర్డు నామినేటెడ్ సభ్యుడు రామకృష్ణ అన్నారు. సోమవారం ఆరో వార్డు పరిధిలోని మహాత్మాగాంధీనగర్ బస్తీలో పర్యటించి బస్తీలో నెలకొన్న సమస్యలు తెలుసుకున్నారు. బస్తీవాసులు కంటోన్మెంట్‌లో సరిపడా నీరు ఇవ్వకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, రాష్ట్ర ప్రభుత్వానికి మొరపెట్టుకున్నా దున్నపోతు మీద వర్షం పడినట్టు వ్యవహరిస్తున్నదని మండిపడ్డారు. ఇకపై కంటోన్మెంట్ వాసులంతా రాష్ట్ర ప్రభుత్వంపై పోరుకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో స్థానిక నేతలు, బస్తీవాసులు పాల్గొన్నారు.

**COLLEGE OF LAW FOR WOMEN**
AMS, F2, 2-2-18/50, D.D.Colony, Hyd-13.
**SPOT ADMISSIONS FOR LEFT OVER SEATS - 2024-25**

| S.No. | COURSE | OC | BC | | | | | SC | ST | TOTAL |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | | A | B | C | D | E | | | |
| 1 | B.A. LL.B (5YDC) | 2 | - | 1 | - | 1 | - | 1 | - | 5 |
| 2 | LL.B (3YDC) | 1 | - | 2 | - | 1 | - | 4 | 3 | 11 |

Spot Admission Seats shall be filled as per merit and Reservation Category. In case Candidates of a particular Reservation Category are not available the Seat shall be allotted to other Candidates as per Government Rules.
**Eligibility for Spot Admissions:** Should have been (i) Qualified in TS LAWCET/ TSPGLAWCET, 2024 (ii) Paid Spot Admission Fee to the Convener (iii) Registered for Spot Admission at the following link: **https://lawcetadm.tsche.ac.in/spot/info/index?cc=AMSH**
Process of Admissions: (i) Submit your Application at the College **before 1.00 p.m. on 23-10-2024.** (ii) Allotment of Seats shall be notified by **5.00 p.m. on 23-10-2024** at the College Notice Board (iii) Report to the College by **12.00 p.m. on 24-10-2024** along with (a) Fee payment challan (b) Originals of Educational and Caste Certificate, Transfer Certificate (TC) and 3 Sets of Xerox Copies and (2) Passport size Photos. For further details: visit website: **http://amswomenslawcollege.org/** **Secretary**